# సతికి పతిచేసే సేవ ఏమిటి?

వదినెదగ్గర కూర్చున్న లలితకు కాలింగ్ బెల్ వినపడింది. "అబ్బబ్బ ఈయన గారి సేవలతోనే నా జీవితం గడచేటట్లు కనబడుతుంది" అనుకుంది లలిత మనస్సులోనే. బెల్ వినిపించి అయిదు నిమిషాలైనా లలిత వెళ్ళకపోవడం చూసి ఆలుమగల మధ్య చిలిపి కయ్యం వచ్చింది కాబోలనుకుంది సరళ.

"ఇంకా వెళ్ళలేదేం? నీకొరకు చూస్తుంటాడు." అంది సరళ.

"నీ వెన్ని చెప్పు ఈయనకిక నే సేవలు చెయ్యలేనమ్మా వదినా!" అంది లలిత చిరాకుగా.

"ఏం! భర్తకు సేవచెయ్యడం కూడ ఒక కష్టమేనా?" నవ్వుతూ ప్రశ్నించింది సరళ.

"మా అన్నయ్య ఏమీ అనరు కాబట్టి అలా అంటున్నావ్, మీ తమ్ముడిలా ఇలా చెయ్యి, అలా చెయ్యి, అని చెబితే నీకు తెలిసేది" అంది లలిత హేళనగా.

"ఆయన పనులన్నీ ఆయన చెప్పకముందే నేను చేస్తుంటాను. కాబట్టే ఆయన ఏమీ చెప్పరు, చెప్ప నవసరంకూడ లేదు," అంది సరళ గొప్పగా.

"అలా నువ్వనుకుంటున్నావ్, అది అసలు సంగతి కాదు. మా అన్నయ్యగారికి తన భార్యను కష్టపెట్టడం ఇష్టంలేదు, సర్దుకుపోతుంటారు. ఈయన అలాంటివారు కారు శుద్ధ మొండి, ఉదయం లేవగానే నేను ముందు అలంకరించుకొని మరీ ఆయనను లేపాలట, ముఖం కడుక్కోటానికి నీళ్లు అందివ్వాలట, స్నానం చేస్తున్నంతసేపూ అక్కడే ఉండి ఆయనకేం కావాలో చూడాలట, తలకు చమురు నేనే వ్రాయాలట, కోటూ బూటూ తొడగాలట, కాఫీ యిచ్చి, ఆయన వెళ్ళిపోయిన తర్వాత నా పనులు చేసుకోవాలట, మధ్యాహ్నం రాగానే కోటువిప్పాలట, బూట్లు విప్పాలట, భోజనం చేస్తున్నంతసేపూ దగ్గరే కూర్చుని ఏది కావాలో చూడాలట, ఇంకా నయం తినిపించమనలేదు......"

"ఏం? అంటే తప్పా, మొన్న నాలుగు రోజులూ నేను మా అన్నయ్యకు తినిపించలేదా?"

"ఆయనకు చేతికి దెబ్బతగిలింది కాబట్టి నువ్వు తినిపించావు."

"చేతి కొస్వానిస్తే ఆయనే తినే వారుగా?"

"నువ్వెన్ని చెప్పు. నే నాయన కోరిన సేవలు చెయ్యలేను."

"అంటే..నీకు వాడిమీద ప్రేమలేదా?" సూటిగా ప్రశ్నించింది సరళ.

"ప్రేమెందుకు లేదు, ఆయనంటే నాకెంతో ప్రేమ."

"పతి సేవ చెయ్యడమే సతి ధర్మం కాదా?"

"సతి పతికి సేవచెయ్యాలి, కాని సతికి సేవచేసే వాళ్లెవరు?"ఎదురు ప్రశ్న వేసింది లలిత.

"పతి."

"ఆయన నాకు కాళ్ళు పడుతున్నారా? బొట్టూ కాటుక పెడుతున్నారా?"

"అయితే నువ్వనేది వాడు నీకు కాళ్లు పట్టాలా?" అనుమానంగా అడిగింది సరళ.

"నేనన్న మాటకు ఉపమానంగా చెప్పేను గాని కాళ్లు పట్టమని కాదు. ఇకనుండి నేనాయనకు ఎటువంటి చాకిరికూడ చెయ్యను. ఆయన పనులు ఆయన చేసుకోవాలి."

సరళ మరేమీ మాట్లాడకుండా ఊరుకొంది.

ఎన్నిసార్లు బెల్ కొట్టినా లలిత రాకపోవడం చూసి ఆమె బుర్రలో ఏదో పురుగు ప్రవేశించిందనుకొన్నాడు క్రిష్ణ. దుస్తులు మార్చుకొని భోజనానికి క్రిందకు వెళ్ళేడు. లలిత వడ్డిస్తుందనుకొన్నాడు, కాని అక్కడ సరళ వడ్డించటంతో లలిత బుర్రలో పెద్ద పురుగే ప్రవేశించిందని నిర్ధారణ చేసుకొన్నాడు. భోజనంచేసి మేడమీదకుపోయి కాస్త నడుం వాల్చాడు. లలిత తన భోజనం ముగించుకొని మేడపైకి వచ్చింది.

"పిలుస్తే రాలేదేం? వళ్లు పొగరెక్కిందా?" కాస్త నెమ్మదిగానే అడిగేడు.

"నా వంటికే పొగరూ లేదు, మీకొచ్చిందేమో?" నెమ్మదిగానే జవాబిచ్చింది. నెమ్మదిగా జవాబిచ్చినా, దాంతో అతని వళ్లు మండింది.

కొండపల్లి సాంబమూర్తి

"ఇన్నాళ్లు నెమ్మదిగా చెప్పిన మాటలన్నీ నీకు కాదన్నమాట?" కాస్త కోపంగా అడిగాడు క్రిష్ణ. లలిత మౌనంగా ఉండిపోయింది.

"మాటాడవేం?" గద్దించి అడిగాడతను.

"ఎందుకలా గొంతు చించుకొంటారు?" ఉక్రోషంతో అరచింది లలిత. ఆమె చెంప "ఫెళ్ళు"మంది. కన్నుల నీళ్లు గ్రుక్కుకొని అక్కడే కూలబడిపోయింది.

"ఇంత పెడసరంగా ఉంటే సంసారం సాగినట్టే" అంటూ బట్టలు వేసుకొని చరచర వెళ్ళిపోయేడు. మంచంమీద పడి కసి తీరేవరకు ఏడ్చి నిద్రపోయింది. సాయంకాలం నిద్రనుండి లేచి మొగం కడుక్కొని తల దువ్వుకుంది. "ఏమైనాసరే, అతని పనులతను చేసుకోవాలి" అని నిశ్చయించుకొని, మంచంపైనున్న రెండు పరుపులలోను ఒక పరుపు క్రిందకు తీసుకొని వెళ్ళిపోయింది.

ఎనిమిది గంటలకు క్రిష్ణవచ్చి మంచంపైనున్న ఒక్క పరుపును చూసి నవ్వుకున్నాడు. భోంచేసి హాయిగా నిద్రపోయే

> "పతిసేవ చెయ్యడమే సతిధర్మం కాదా?"
> "సతి పతికిసేవచెయ్యాలి, కాని సతికి సేవచేసేవాళ్లెవరు?"
> ఎదురుప్రశ్న వేసింది లలిత.
> "పతి" అన్నది సరళ.



శ్రీ॥ డి నరసింహయ్య (బెంగుళూరు) గారి కుమారుడు చి॥ పద్మనాభ (ఇన్‌కంటాక్సు అధికారి, కలకత్తా)కు, శ్రీ జి వి కె మూర్తి (బ్రూక్‌బాండ్ ఇండియాలిమిటెడ్ ఆఫీసరు) గారి కుమార్తె చి॥ సౌ॥ పద్మకు గడచిన అక్టోబరు 30 వ తేదీన వివాహం జరిగింది

## ★ పతికి సతిచేసేసేవ ఏమిటి? ★

డతను సరళ ఎంత బ్రతిమాలినా లలిత భోజనం చెయ్యలేదు ఏమీ చేయలేక సరళ తన గదిలోనికి వెళ్ళిపోయింది లలిత పడుకున్నది ఆవులసాల ప్రక్కనున్న గది గదిలో దోమలగోల జాస్తిగా ఉంది ఎన్ని దోమలు కుడుతున్నా ఖాతరు చెయ్యకుండా పంతంకొద్దీ అలాగే నిద్రపోయింది

ఉదయం ఎనిమిది గంటలైనా లలిత లేవలేదు క్రిష్ణ అప్పటికే తన పనులన్నీ ముగించుకొని వెళ్ళిపోవటానికి జోళ్లు తొడుక్కుంటున్నాడు సరళ వెళ్లి లలితను తట్టి లేపింది. ఆమె శరీరం సలసల కాగిపోతూంది నుదుటిమీద చెయివేసి చూసింది తీవ్రంగానే జ్వరం వచ్చింది మేడ మీదకు వెళ్ళి క్రిష్ణతో లలితకు జ్వరం వచ్చిందని చెప్పింది క్రిష్ణ లలిత వద్దకు వచ్చి ఆమెను మెల్లగా మేడ మీదకు తీసుకొనివెళ్ళి మంచంపై పరుండబెట్టి వేడినీళ్లు తెచ్చి "మొహం కడుక్కో" మన్నాడు మొహం కడుక్కొని సరళ తెచ్చిన కాఫీ త్రాగింది లలిత.

"అలా పడుకో! ఇప్పుడే వస్తా"నని చెప్పి క్రిష్ణ వెళ్ళిపోయేడు.

"వదినా! ఆయన కాఫీ త్రాగేరా?" నీరసంగా అడిగింది సరళని

"నువ్విలా ఉంటే వాడు కాఫీ త్రాగుతాడా?" క్లుప్తంగా జవాబిచ్చింది లలిత మరేం మాట్లాడలేదు కొద్ది సేపట్లోనే క్రిష్ణ పళ్లతోను రొట్టెలతోను, వచ్చాడు సరళ క్రిష్ణకు కాఫీ తెచ్చియిచ్చి, వంటలక్కకి సామానివ్వటానికి వెళ్ళిపోయింది బత్తాయి పండొకటి ఒలిచి తొన ఒక్కొక్కటే ఆమె నోటి కందిస్తూ కూర్చున్నాడు క్రిష్ణ

"ఏమండీ! ఒళ్లంతా నొప్పులుగా ఉంది కాళ్లు చేతులూ పీక్కు పోతున్నాయి," బాధగా అంది లలిత

"రాత్రి తమరు దోమలకు బాగుగానే భోజనం పెట్టినట్లుందే?" అన్నాడు ఆమె చేతిమీద దోమలు కుట్టినచోట దద్దుర్లు చూస్తూ

"అబ్బ! ప్రాణాలు పోతుంటే ఏమిటండీ ఈ హాస్యాలు" బాధగానే అంది లలిత అతను నొచ్చుకున్నాడు. మెల్లగా ఆమె చేతులు పట్టడం మొదలు పెట్టేడు చేతులు పట్టడం పూర్తయిన తర్వాత ఆమె కాళ్ల మీద చేతులు వేసేడు లలిత గభాలున లేచి,

"నా కాళ్లు మీరు పట్టకూడదు, తప్పు, లేవండి" అంది తన కాళ్లను తన చేతులతో నొక్కుకుంటూ

"తప్పులేదు, నీ తప్పు లేదు పడుకో"- అన్నాడు లలిత ఏమీ అనలేక అలాగే పడి ఉండి పోయింది అతను కాళ్లు, చేతులు పట్టడం మూలాన ఆమెబాధ చాలవరకు తగ్గిపోయింది

"లలితా . " జవాబు రాలేదు

ఆమెకు నిన్నటి దినమున వదినెతో అన్న మాటలే మరీ మరీ జ్ఞప్తికి వస్తున్నాయి "పతికి సతి సేవ చెయ్యాలి సతికి సేవచేసే వాళ్లెవరు?" అని తనడిగిన ప్రశ్న చచ్చు ప్రశ్నలా అనిపించింది

"పతి" అన్న జవాబు తనని వెక్కిరిస్తున్నట్లు తోచింది

"మధ్యాహ్నం లలితకు కొంచెం జ్వరం తగ్గటం వలన క్రిష్ణ కోర్టువద్దకు వెళ్ళిపోయేడు భోజనంచేసి సరళ లలిత గదికి వచ్చి కుర్చీలో కూర్చుంది క్షణం సేపు ఇద్దరూ నిశ్శబ్దంగా ఉన్నారు

"దోమ తెరలమధ్య వెచ్చగా నిద్రపోయే దానికి, దోమల మధ్య నిద్రపోయే గతి ఎందుకు పట్టిందో?" సరళ అన్న ఈ మాటలు తన్ను పరిహసిస్తున్నట్లు తోచాయి

"అవునుగాని లలితా! క్రిష్ణ నీ కెటువంటి చాకిరీ కూడ చెయ్యలేదా?" ప్రశ్నించింది సరళ తనెందుకు తగ్గాలి అనుకుంది లలిత

"నెలకొక్కపూట చేస్తే, రోజూ ఆయనకి చెయ్యాలా?"

"పిచ్చిపిల్లా! నీ కింకా సంసార బాధలు తెలియలేదు భార్యలకు భర్త లెప్పుడూ సేవ చేస్తుంటారు వాళ్ల విశ్రాంతి గంటలు తప్పిస్తే వాళ్లు కష్టపడే ప్రతి నిమిషం కూడ భార్యకు చాకిరి చేస్తుంటారు" ఆశ్చర్యంగా తనకేమీ బోధ పడనట్లుగా చూసింది లలిత

"ఇదుగో, ఇటు చూడు ఆ బీరువా ఎందుకు కొన్నాడు?"

"నా బట్టల కోసం, నా సామాను కోసం"

"దానికి నిలువుటద్దం ఎందుకు వేయించాడు?"

"నేను అలంకరించుకోటానికి"

"ఆ కుర్చీ?"

"నేను కూర్చొని అలంకరించుకోటానికి"

"బీరువా పైనున్న ఆ లైటు ఎందుకు?"

"అక్కడ బాగుగా వెలుతురు రాదు పాపిట సరిగా కనపడదని వేయించారు"

"వాటికె కంతయింది?"

డబ్బుకు చాకిరికి ఉన్న సంబంధమేమిటో లలితకి అర్థం కాలేదు

(56-వ పేజీ చూడండి)



తాక వచ్చే తరగలు

★

ఫొటో: బి. రంగనాథన్.

# ★ పతికి సతిచేసే సేవఏమిటి? ★

"మాట పాతిక" మెల్లగా సమాధానమిచ్చింది.

"అది ఎన్నాళ్ళలో సంపాదిస్తాడో నీకు తెలుసా?"

"జీతాలు బాగుంటే పన్నెండు రోజుల సంపాదన."

"నీ సింగారం గురించి, నీకు పాపిట సరిగా కనుపించడం కొరకు, నువ్వు నిలుచుని దువ్వుకొంటే అలిసి పోతావు గాబోలని కూర్చొని దువ్వుకొందుకు, వాడు తనపదిహేను రోజులకష్టం నెచ్చించాడన్నమాట."

లలితకు ఇది సబబుగా కన్పించినా

"ఏం? వారు దువ్వుకోరేంటి అక్కడ?" అని ప్రశ్నించింది.

"వాడి గురించి కాదుగా అది చేయించింది? పోనీ నీకు నెక్లెస్ చేయించాడు. నీకు తోసుపోదని ఈ రేడియో కొన్నాడు. ఇంకా ఎన్నో నగలు చేయించాడు, ఎన్నో చీరలు కొన్నాడు. వాటి కన్నిటికి మూడు వేలన్నా అయి ఉంటాయి. అంటే సంవత్సరం కష్టపడి సంపాదించిన దన్నమాట."

లలిత మాట్లాడలేదు.

"ఆ జోడెంతకు కొన్నాడు?"

"పాతిక"

"చూడు లలితా! ఆ జోడు నువ్వెప్పుడు తొడగవు. ఎప్పుడో సినిమాకు వెళ్ళేటప్పుడే తొడుగుతావు. ఆ మాత్రం దానికి మూడు రూపాయల జోడుకొంటే సరిపోయేది. కనీసం వాడు కూడ పదహారు రూపాయల జోడు కొనుక్కొని నీకు ఖరీదైనది కొన్నాడంటే, నీవు వేసే ప్రతి అడుగుకు విలువ యిస్తున్నాడన్నమాట. మగవాళ్లు చేసే చాకిరి వాళ్ళకోసరం కాదు. మనకోసం మన ఆనందంకోసం. ఇంత కష్టపడి నీకు ఆనందం కూరుస్తున్న భర్తకు నీవు సంపాదించి పెట్టవలసింది లేకపోగా, ఆయన కోటూ బూటూ విప్పటానికి కష్టపడుతున్నావంటే నాకాశ్చర్యంగా ఉంది. వాళ్లకుంచే ఈ సంపాదనైతే వాళ్ళింత కష్టపడక్కర్లేదు. రోజుకో గంటచాలు. వాళ్లు కష్టపడేదంతా, ఇప్పుడు మనకొరకు, రేపు మనంకనే పిల్లల కొరకున్నూ. వాళ్లు మనకొరకు పడుతున్న కష్టానికి మనం ఎంత సేవచేసినా ఋణం తీరుతుందా? నువ్వేమీ సంపాదించక్కర లేదు, వాళ్ళ కానందం చేకూర్చడమే. అదీ కాక భార్యకు చెప్పి చేయించుకొంటే భర్తకు ఆనందం ఉండదు. భార్య తనంతట తాను సేవచేస్తేనే భర్త ఆనందిస్తాడు. మీది కొత్త సంసారం కాబట్టి అలా చెయ్యమని వాడు చెప్పేడు. అలా చేస్తేనే వాడి కానందం."

"ఏం? నామాటలు బాధగా ఉన్నాయా?"

"లేదొదినా! నీ మాటలవలన నాకు జ్ఞానోదయమైంది."

లలిత పశ్చాత్తాపపడిందని తెలుసుకొని సరళ మాటలు మార్చింది.

"ఉష్ణం తగ్గిందా?" అంటూ ఆమె నుదుటిపై చేయి వేసి "అయ్యగారి చెయ్యి తగలటంతోనే తగ్గిపోయినట్లుందే?"

ఇద్దరూ పకపక నవ్వుకున్నారు.

"రా! మొగం కడుక్కొని తలకొంచెం దువ్వుకో పువ్వులు దండ గుచ్చియిస్తాను.

* * * *

రాత్రి ఎనిమిది గంటలకు కృష్ణ యాపిల్ మొదలైన రకరకాల పళ్లు పట్టుకొని తన గదిలోనికి వెళ్ళేడు. మంచంపై లలిత లేదు. జ్వరం పూర్తిగా తగ్గిపోయివుంటుందనుకొని కుర్చీలో కూర్చున్నాడు.

"ఇంత ఆలస్యంగా వచ్చారేం?" అంటూ లలిత అతని దగ్గరగా వచ్చింది.

"అమ్మగార్కి పళ్లుకొనాలని బజారుకు వెళ్ళేను" అంటూ లేచి నిల్చుని కోటు విప్పటానికి గుండీలు పట్టుకొన్నాడు. ఆమె అతనికోటు విప్పి స్టాండుకు తగిలించింది. బూట్లు విప్పటానికి కాళ్ళదగ్గ కూర్చుంది. కృష్ణకు అమితానందం కలిగింది. ★

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.